

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 22 ఏప్రిల్ 2025 పేజీలు 8


### అధికారులు బాధ్యతాయుతంగా

# పని చేయండి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

- అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



కుట్టు శిక్షణ మహిళలతో మాట్లాడుతున్న మంత్రి బిసి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అధికారులు తమ విధుల పట్ల బాధ్యతా యుతంగా పని చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కోవెలకుంట్లలోని 5వ సచివాలయం, హెల్త్ క్లీనిక్ సెంటర్, డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంను మంత్రి బిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5వ సచివాలయంలో కొంత మంది సిబ్బంది విధుల్లో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వరప్రసాద్ రావును మంత్రి ఆదేశించారు. డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో మహిళలకు అందించే కుట్టు శిక్షణ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. మహిళలు స్వశక్తిగా ఎదిగేందుకు మిగతా 2లో

ఏదైనా దయ్యం పడితే దాన్ని ఏదో రకంగా మంత్రమో.. తంత్రమో వేసి అయినా లేదా దేహశుద్ది తో కాని వదిలించవచ్చు పూర్వకాల పద్దతిలో.. కాని నేటి బంగార్రాజులకు బెట్టింగ్ అనే భూత ం పట్టింది అంటే దాన్ని వదిలించడానికి త్రిలోకాధిపతుల చేతకూడా కాదని అమ్మనాన్నల ఆవేదన.. కొడుకు కోరికల మేరకు లక్షలు పోసి కొనిచ్చిన ద్విచక్ర వాహనాలు.. ఇంట్లో తెలియకుండా డబ్బుదొంగలించడాలు.. చివరాకరకు అప్పులు చేసి కాని బెట్టింగ్ అనే భూతం వైపుకు వెళ్లడం మాత్రం నేటి తరం మనుషులను నిర్వాహకులు మృగాల్లా పీండేస్తున్నారు. యువత చేస్తున్న ఈ బెట్టింగ్ వల్ల కలహాల కుటంబాల్లో కల్లోలం నెలకుంటుంది.. చివరకు అమ్మనాన్నలు పిల్లలు చేసిన అప్పులు తీర్చలేక.. గౌరవం అనేదాన్ని పోగొట్టుకోలేక ఆత్మహత్యల వైపుకు పోతున్నారు.. బంతికో రేటు.. బౌండరీకి ఓ రేటు అని మారూటు సప 'రేటు' అనే బూకేల పని ఎవరు పడతారు.. కుటుంబాలను ఎవరు కాపాడతారు అని కుటుంబ పెద్దలు మదన పడుతున్నారు..

## బెట్టింగ్ భూతం..

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

# కుటుంబాల్లో కల్లోలం..!!



- యువతని టార్గెట్ చేస్తున్న నిర్వాహకులు
- పల్లెల్లోనూ బంగార్రాజులు
- అంతా ఆన్‌లైన్ పందేలు
- బంతి బంతికి రేట్లు..బ్యాట్ బాదుడుకు సప"రేటు"
- కుదేలవుతున్న కుటుంబాలు
- ఆత్మహత్యల వైపుకు అమ్మనాన్నలు



2లో



### ఎంబిబిఎస్‌లో మెరిసిన

# కర్నూలు మెడికల్ కళాశాల ఆణిముత్యాలు

- స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించిన ఐదు మంది విద్యార్థులు



డా. మహేష్ పునుగుపాటి కార్డియాలజీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు | డా. ఆదిత్య, నెఫ్రాలజీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు | డా. రంగవేణి, నెఫ్రాలజీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు | డా. హిమజ, యూరాలజీ విభాగంలో స్టేట్ సెకెండ్ ర్యాంకు | డా. కిషన్‌రెడ్డి, ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో స్టేట్ థర్డ్ ర్యాంకు

### వాట్సాప్ గవర్నెన్స్ సేవలు

# వినియోగించుకోవాలి

- వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో చైతన్యం కల్పించండి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వాట్సప్ గవర్నెన్స్ సేవలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయనా ఆడిటోరియం నందు ఏపి ప్రభుత్వం వాట్సాప్ సేవల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందచేస్తున్న వివిధ పౌరసేవలు మరింత చేరువ చేసే క్రమంలో వాట్సప్ గవర్నెన్స్ 9552300009నంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి ఇంటి వద్ద నుండే పౌర సేవలు మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభమైందన్నారు. మిగతా 2లో

### హెపటైటిస్ వైరస్ పై అవగాహన పొంది

# చికిత్సలు తీసుకోండి

- గిరిజనుల జీవనోపాధులను మెరుగుపరచండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




తేనెటీగల పెంపకం కరదీపికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

సూర్య www.suryaa.com

మంగళవారం | 22 ఏప్రిల్ 2025

# బెట్టింగ్ భూతం .. కుటుంబాల్లో కల్లోలం..!!

(మొదటి పేజి తరువాయి)

ఏదైనా ఆటను ఆశ్వాదించాలి. కాని దాన్ని వ్యాపారంగా మలుచుకున్న బెట్టింగ్ రాయళ్లు ఉచ్చులో చిక్కకుండా ఉండాలి నేటి తరం యువత అలాంటిది ఏమిలేదు ఇల్లు గుల్ల అయినా పర్వాలేదు.. గౌరవ మర్యాదలు పోయినా పర్వాలేదు.. అమ్మ నాన్నలు లేకున్నా ఏమికాదు అనే నానుడిలోకి వచ్చేలా చేసింది సమాజం.. పైరుకు మాత్రమే బెట్టింగ్ జోలికి వెళ్లితే సహించం అనే హెచ్చరికలు చేస్తున్న అధికారులు ఈ భూతాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేయ్యడానికి ఎందుకు కంకణం కట్టుకోలేక పోతున్నారు.. గత నెల క్రితం చాంపియన్‌ట్రోఫీ ఈ నెలలో ఐపిఎల్ ఇలా క్రీడాకారులు క్రికెట్ ఆడుతున్నారు.. ఇదే అదునుగా ఆక్రమార్కులు సంపాదనకు యువతను అధికంగా ఎర వేస్తున్నారు.. బెట్టింగ్ అనే భూతంలోకి దించేసి దోచేసుకుంటున్నారు.. పట్నాలే కాదు.. పల్లెల్లోనూ బంగారాజులు ఈ భూతం వలలో చిక్కకుని చిక్కుల్లో పడుతున్నారు.. చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ చాలు అంతా పక్కదారులు పట్టించడానికి బెట్టాంగ్ యాప్‌లు దించేసుకోవడం అంతా ఆన్‌లైన్ లోనే క్రికెట్ ఆశ్వాదించడం ఓ పని అయితే.. అదే చరవాణిలో ఆన్‌లైన్ డబ్బు చెల్లించి మహానగరాల్లో ఉన్న మాయగాళ్లను బాగుపరుస్తున్నారు.. వారికి స్థానికంగా ప్రతి చోట నిర్వాహకులు కూడా లేకపోలేదు.. భాగా డబ్బున్న వారి కుటుంబాల్లో ఉన్న వారిని చూసుకుని ఇలా బెట్టింగ్ అనే ఊబిలోకి దించేస్తున్నారు.. ఎమ్మిగనూరు , ఆదోని , మంత్రాలయం, కర్నూలు ప్రాంతాల్లో మద్యదళారులు బెట్టింగ్ అనే పదంతో కుభేరులు అవుతున్నారు. వారిని నివారించాల్సిన అధికారులకు ఉన్నా వారి వెనుక ఉన్న రాజకీయ అన్నలు ఒత్తిడి తట్టుకుని ఇక్కడ విధులు చెయ్యాల్సి ఉంటుంది కావున బెట్టింగ్ నిర్వాహకుల జోలికి వెల్లరని అర్థం అవుతుంది.. కోట్ల రూపాయలు చేతులు మారుతున్న బెట్టిం భూతాన్ని తరిమెయ్యలేకుండా పోతున్న అధికార యంత్రాంగం.. కనీసం నిర్వాహకులపై చర్యలు తీసుకుని కట్టడి చేసినా కాస్తా అయినా కుటుంబాలకు ఉపసమనం కలుగుతుందనే చెప్పవచ్చు ..

**బూకేలకు ఏజెంట్లే కీలకం .. వాట్సాపుల్లో అనుసంధానం :**

మహానగరాల్లో ఉన్న బెట్టింగ్ మాయగాళ్లకు జిల్లాలో దళారులను ఏర్పాటు చేసుకుని ప్రతి పట్టణంలో వాట్సప్ యాప్‌లలో లింకులను పంపి బెట్టింగ్‌లను నడుపుతున్నారు. బెట్టింగ్ దళారులు ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోయి పబ్బం గడుపుకుంటున్నారు.. ఇటీవలనే ఎమ్మిగనూరులో సోమప్పనగర్‌లో ఓ యువకుడు లన బెట్టింగ్ జోరు పెంచుకోవడానికి పచ్చకండువా వేసుకున్నారు.. ఇక అధికార పార్టీ అండదండలు ఉన్నయనే నేపద్యంలో ఆ యువకుడు పట్టణంలో సందుకో చిన్న దళారులను పెట్టుకుని రోజుకు 70 నుండి 80 లక్షల రూపాయల దాక బెట్టింగ్ నిర్వాహణ చేపడుతున్నట్లు తెలుస్తుంది.. ఇక పాత వ్యక్తి చాలా సార్లు బెట్టింగ్ కేసుల్లో జైలు వెల్లివచ్చినా ఆయనలో మార్పు రాలేదనే అర్థం అవుతుంది.. ఆయన అడ్డా అంతా లక్ష్మిపేట, శ్రీనివాస సర్కిల్ , బంగారు బజారు. గాంధి సర్కిల్ ప్రాంతాలను పంచుకుని యువతకు వల వెయ్యడం జేబులు లూటీ చేయ్యడం జరుగుతునే ఉంది.. ఇలా చిన్న కమెలా ఏరియాల్లో కూడా బూకేలకు దళారులు పుట్టుకొచ్చారు. బెట్టింగ్ భూతం నుండి కాపాడి కుటుంభాల్లో కల్లోలం ఆపాల్సి ఉంది.

# అధికారులు బాధ్యతాయుతంగా పని చేయండి

(మొదటి పేజి తరువాయి)

కుట్టు శిక్షణ కేంద్రాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కుట్టు శిక్షణ కేంద్రంలో కుర్చీలు లేవనే విషయాన్ని మహిళలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో మంత్రి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి వాటిలో అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సిబ్బంది నిర్లక్ష్యం తగదని వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి అపరిశుభ్రత ఉండకూడదని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సంబంధించిన రికార్డులను మంత్రి పరిశీలించారు. కోవెలకుంట్ల మండలంలో భూసర్వేపై స్థానిక తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డిని మంత్రి విషయాలను అడిగి



హెల్త్ సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి

తెలుసుకున్నారు. సకాలంలో భూసర్వేను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పని చేయాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# హెపటైటిస్ వైరస్‌పై అవగాహన పొంది చికిత్సలు తీసుకోండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** హెపటైటిస్ బి,సీ వైరస్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పొంది నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకుని అందుకు తగ్గ నివారణ వ్యాక్సిన్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో అధికారులతో సమీక్షించారు. ఈసమీక్షలో హెపటైటిస్ బి,సి వైరస్‌పై మైక్రోబయలాజీ విభాగాధిపతి డాక్టర శ్రీనివాస్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిలీల్లాలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 2022లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అభివృద్ధి చేశారన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా జిల్లా నలుమూలల నుంచి కాక ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు విస్తృత సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హెపటైటిస్ బి,సి వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలు ప్రభుత్వ సర్వజన ఆసుపపత్రిలో ఉచితంగా చేస్తున్న హెపటైటిస్ వైరస్ పరీక్షలను చేయించుకుని పాజిటివ్‌గా నిర్ధారణ అయితే ఉచితంగా వైద్య సేవలు పొందడంతో పాటు విస్తృత అవగాహన తీసుకుని రావాలని కోరారు. దేశ వ్యాప్తంగా 254 మిలియన్స్ జనాభా హెపటైటిస్ వైరస్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు హెపటైటిస్ బి కేసులు 1.90శాతం, హెపటైటిస్ సి 0.17శాతం మేరకు నమోదయ్యాయన్నరు. నివారణ కోసం నాలుగు డోసులు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు ఎవరైనా హెపటైటిస్ పరీక్ష చేసుకుని పాజిటివ్‌గా నిర్ధారణ అయితే వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు.

**గిరిజనుల జీవనోపాధులను మెరుగుపరచండి :** జిల్లాలోని 14 మండలాల్లోని 45 నివాసిత గిరిజన ప్రాంతాల గిరిజనుల జీవనోపాధులపై దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాస్త్రవేత్తలను సూచించారు. సోమవారం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో శబూస్త్రీయ పద్ధతిలో తేనేటీగల పెంపకంపై ఏడురోజులశిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జాన్సన్, ఏడిఆర్‌సి డిడి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అనాది కాలం నుంచి గిరిజన తాండ ప్రాంతంలో గిరిజనులు వారసత్వ సంపదగా అటవీ మార్గాన్ని ఎంచుకుని అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పుడిప్పుడే తమ జీవనసరళి మార్చుకుని సమాజంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో చేయూతనిచ్చి వారి జీవనోపాధులను ఎంపొందించేందుకు కృషి చేయాలన్నారు. తాను ఇప్పటి వరకు జిల్లాలో 12 గూడెంలలో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. నాణ్యమైన తేనెతో పాటు తేనెటీగల వలన వచ్చే వివిధ ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొందవచ్చన్నారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని సమూహంగా వన్‌దన్ వికాస కేంద్రాల ద్వారా చేపట్టినట్లయితే భవిష్యత్తులో నంద్యాల జిల్లా నుంచి తయారు చేసిన ఈ తేనెను రాష్ట్ర మొత్తం కూడా సరఫరా చేసేందుకు మంచి వనరులు ఉన్నాయన్నారు. అసోసియేట్ డైరెక్టర్ జాన్సన్ మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చెంచులకు జీవనోపాధి కల్పించుటలో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం అనే శిక్షణ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారపురెడ్డి కుంట గ్రామానికి చెందిన చెంచులకు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏడిఆర్‌సి డిడి చెన్నయ్య మాట్లాడుతూ నాణ్యమైన తేనె లభ్యత అనేది ప్రశ్నార్థకంగా ఉన్న పరిస్థితులలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తేనె తీగల పెంకందారులకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ఈసందర్భంగా నల్లమల హనీ బీ పార్క్ బలపనూరు గ్రామం వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి తేనె తీసే విధానాని తిలకించారు.

## ఎంబిబిఎస్‌లో మెరిసిన కర్నూలు మెడికల్ కళాశాల ఆణిముత్యాలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

ఎన్‌టిఆర్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ సూపర్‌స్పెషాలిటీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులు మెరిశారు. సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో కర్నూలు మెడికల్ కాలేజ్‌కు చెందిన ఐదుమంది విద్యార్థులు స్టేట్ ఫస్ట్, సెకెండ్, థర్డ్ ర్యాంకులు సాధించారు. కార్డియాలజీ విభాగంలో డాక్టర్ మహేష్ పునుగుపాటి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకు, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ రంగవేణిలు నెఫ్రాలజీ విభాగంలో ఫస్ట్ ర్యాంకు, డాక్టర్ హిమజ యూరాలజీ విభాగంలో యూనివర్సిటీ సెకెండ్ ర్యాంకు, ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో డాక్టర్ కిషన్‌రెడ్డి యూనివర్సిటీ థర్డ్ ర్యాంకు సాధించారు. విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ రాష్టంలో పేరున్న కాలేజీ కర్నూలు మెడికల్ కాలేజీ అని విద్యార్థులు కర్నూలు మెడికల్ కాలేజీ పేరు నిలబెట్టారని వారిని ఆమె అభినందించారు. కర్నూలు మెడికల్ కాలేజీ నుండి సూపర్ స్పెషాలిటీ విభాగంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాల్లో మొత్తం 9మంది పరీక్షలు రాయగా అందరు మంచి మార్కులతో పాసయ్యారని అందులో ఐదు మంది విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు రావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ ర్యాంకులు సాధించడం పట్ల ఆయా విభాగాల అధిపతులు ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ మంజులాభాయి, టీవీ ప్రొఫెసర్ డాక్టర్ అనంతనాగ్, డాక్టర్ మోహన్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

## వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

250కిపైగా సేవలను వాట్సప్ గవర్నెన్స్ అందిస్తుందన్నారు. ప్రజల వద్దకే దృవపత్రాలు, లైసెన్స్‌లు, పన్నుల చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్ష ఫలితాలు వంటి అనేక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని జిల్లా ప్రజలు త్వరితగతిన పారదర్శకంగా పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెసి నవ్య, డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, జడ్‌పి సిఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** 2025 – 2026 విద్యా సంవత్సరానికిగాను మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశ పరీక్ష సోమవారం ముగిసింది. బనగానపల్లె రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 120మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 115 మంది విద్యార్థులు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్ రామలక్ష్మి తెలిపారు. ఈ పరీక్షలు రాసిన విద్యార్థులు విద్యా శాఖ మెరిట్ లిస్టు విడుదల చేస్తుందని తద్వార విద్యార్థులకు రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రవేశాలు కల్పించబడతాయని ప్రిన్సిపల్ సి.హెచ్ రామలక్ష్మి తెలిపారు.

# గాలివాన బీభత్సం

**150 ఎకరాకు పైగా మునగపంట నష్టం**

**ఐదు ఎకరాల బొప్పాయి తోట ధ్వంసం**

**కన్నీటిపర్యంతం అయిన రైతులు..ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రత్నపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సానికి దాదాపు 150 ఎకరాల్లో మునగపంట పూర్తిగా నేలమట్టం అయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా బోయినపల్లి గ్రామ సమీపంలో గాలివాన బీభత్సానికి రామళ్ళకోట గ్రామానికి చెందిన రైతు లింగం రామయ్య బొప్పాయి తోట పూర్తిగా నేలమట్టం కావడంతో రైతు కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా రైతు లింగం రామయ్య మాట్లాడుతూ 5 ఎకరాల్లో రూ.6లక్షల పెట్టుబడి పెట్టి తీరీ చేతికి వచ్చినటువంటి బొప్పాయి పంట ఒక్కసారిగా నేలమట్టం కావడంతో రైతు తల్లడిల్లిపోయారు. ఆస్తినష్టం విలువ దాదాపు రూ.10లక్షలు వరకు నష్టం జరగడంతో రైతు తీవ్ర మనోవేదనకు గురైయ్యాడు. విషయం తెలుసుకున్న ఆర్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది సోమవారం రత్నపల్లి గ్రామానికి వెళ్ళి గాలివాన బీభత్సానికి నేలమట్టమైన మునగ, బొప్పాయి తోటను పరిశీలించి, ఉన్నతాధికారులకు నష్టపరిహారం కోసం నివేదికలను తయారుచేసి అందజేస్తామని రైతులకు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇలాంటి పరిస్థితులు ఏ రైతుకు రాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపురం గ్రామంలో అరటితోటలో కూడా అరటి చెట్లు నేలమట్టమైనట్లు సమాచారం అందించని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. రైతుల దగ్గరకు వెళ్ళడంతో వారు అందుబాటులోకి రాకపోవడంతో మంగళవారం పొలాల దగ్గరకు మరొకసారి వెళ్ళి పంటలను పరిశీలించి నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని రైతులకు తెలియజేశారు.









గాలివాన బీభత్సానికి నేలకొరిగిన మునగ పంటలను చూపిస్తున్న రైతు,
నేలకొరిగిన బొప్పాయి తోటను చూపిస్తున్న రైతు

సూర్య



నకిలీ సర్టిఫికేట్లతో.. జాబులు పొందిన వారిపై

# సమగ్ర విచారణ జరిపించాలి



వినతిపత్రం అందచేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** 2023లో వెలువడిన స్టాఫ్ నర్సు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకి కొంతమంది అభ్యర్థులు నకిలీ కోవిడ్ సర్టిఫికేట్, నకిలీ మార్కులిస్టులతో జాబులు పొందారనే ఆరోపణలు వస్తున్నాయని దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి ప్రతం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్లై చేసిన అభ్యర్థుల్లో కొంతమంది నకిలీ కోవిడ్ సర్టిఫికేట్‌లు, మార్కులిస్టులు, నకిలీ క్యాస్ట్ సర్టిఫికేట్‌లు సమర్పించి ఉద్యోగాలు పొందారనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. వీటిలో డిఎంఅండ్‌హెచ్‌ఓ అధికారుల నిర్లక్ష్యం కూడా కనబడుతుందని కావున 2023 నోటిఫికేషన్‌లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి నిజ మైన లబ్ధిదారులకు ఉద్యోగం వచ్చే విధంగా చర్యలు తీసుకుని నకిలీ కోవిడ్ సర్టిఫికేట్లు, మార్కులిస్టులతో ఉద్యోగాలు పొందిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవలన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరుగకపోతే ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కారం అయ్యేట్లు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మంత్రాలయం మండలం రాంపురం గ్రామానికి చెందిన బొగ్గుల రాజేశ్వరికి సంబంధించి



వృద్ధురాలితో సమస్యను అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆదోని మండలం కుప్పగల్ గ్రామానికి చెందిన గోవర్ధన్ సంబంధించి గత కొద్దిరోజుల క్రితం రేకులతో ఒక గుడిసెను నిర్మించుకున్నాను. ప్రస్తుత నా యొక్క గుడిసెను తక్కువ ఎత్తులోనే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, విచారణ చేసి నా సమస్యను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. హోళగుంద మండలం ముగుమానుగొంది గ్రామానికి గాదిలింగ సంబంధించి సర్వే నెం.124ఏలో 4.57ఎకరాల భూమి ఉండగా, రీ సర్వే చేసిన అనంతరం 4.29 ఎకరాల భూమి చూపిస్తుందని, విచారణ చేసిన మిగిలిన 28సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. హోళగుంద మండలం కోగిలతోట గ్రామానికి చెందిన కృష్ణాచారి సంబంధించి సర్వే నెం.111/సి నందు 2.19 ఎకరాల భూమి మా పెద్దల నుండి సంక్రమించినది. సదరు భూమి విచారణ చేసి ఆన్‌లైన్‌లో మా యొక్క పేరు నమోదు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, డిఎల్‌డిఓ రమణరెడ్డి, డిఎల్‌పిఓ నూర్జహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీ, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఉప తహశీల్దారు గుండాల నాయక్, వలి బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యపై ప్రాథమిక విచారణ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన కురువ పెద్దయ్య యాసిడ్ సేవించి ఏప్రిల్ 15న అప్పుల బాధ తాళలేక మృతి చెందాడు. దీనిపై మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ సోమవారం ప్రాథమిక విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులను గ్రామంలో విచారించగా, అతనికి రూ.20లక్షల అప్పు ఉందని తేలింది. మృతుడు రెండున్నరెకరాల్లో వ్యవసాయం కొనసాగించాడన్నారు. అయకం కింద రూ.7లక్షలు మిగత డబ్బులు రూ.14 లక్షలు, బ్యాంకులో తీసుకున్న గోల్డ్ లోను రూ.90వేలు ఉందని విచారణలో తేలిందన్నారు. వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు రాలేక అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ నివేదికను పై అధికారులకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.



## పొగాకు పంటను కొనుగోలు చేయాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పొగాకు పంటను తక్షణమే కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, జిపిఐ కంపెనీకి చెందిన పొగాకు సాగు చేసినట్లయితే మంచి దిగుబడి వస్తుందని, క్వింటానికి 15వేల రూపాయల చొప్పున కొనుగోలు చేస్తామని, రైతులకు మాయమాటలు చెప్పి పంటను సాగు చేయించారని పంట చేతికి వచ్చాక కొనుగోలు చేయకుండా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్వింటానికి రూ.15వేల చొప్పున కొనుగోలు చేయాలని, లేనియెడల ఎకరాకు 70వేల నుండి లక్ష వరకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పొగాకు పంటను కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు సాగు చేసిన రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయంలో సూపరింటిండెంట్ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. ఏపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఉమాపతి, గౌరవ అధ్యక్షులు కారన్న, మండల కార్యదర్శి సిద్ద లింగ ప్ప, నాయకులు నెట్టికంఠయ్య, గుండు బాష, ఓబులేష్, నరసింహులు, ఉరుకుంద, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై వృద్ధుడి లైంగిక దాడి

### నిందితుని పై ఫోక్సో కేసు నమోదు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** సమాజంలో పసి పిల్లలపై కామాంధుల ఆకృత్యాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. సోమవారం పట్టణంలోని బాలికపై వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పట్టణంలోని కొండపేటకు చెందిన 86 సంవత్సరాల వయస్సు గల వెంకటాచలం అనే వృద్ధుడు తమ వీధిలోని 8 సంవత్సరాల వయస్సు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితునిపై పట్టణ పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. గడిచిన వారం రోజుల్లోనే పంట్టణంలో ఫోక్సో కేసు నమోదైంది. దీంతో బాలికల తల్లిదండ్రులు ఆందోళనకు గురౌతున్నారు.

## లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరెస్పాండెంట్‌కు సన్మానం




**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** నంద్యాలలోని జయంత ఫంక్షన్ హాల్‌లో అపుస్మ రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలుగోడు పట్టణం లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరస్పాండెంట్ ఇమాన్యుయల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్షులు సుబ్బా రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి హుస్సేన్ బాషా, అపుస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లాలోని అన్ని యూనిట్ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావృతమవుతున్న సమస్యలపై నిశిత పరిశీలన అవసరం

**– నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు**




ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వస్తున్న ఫిర్యాదుల్లో పునరావృతం అవుతున్న సమస్యలపై అధికారుల నిశిత పరిశీలన అవసరమని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17అర్జీలు వచ్చాయి. వచ్చిన సమస్యలను పరిశీలించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని కమీషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా ఫ్యాప్టో సమావేశం ఆన్‌లైన్ వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు, ఆదోని డివిజన్‌లోని డివైఈఓ కార్యాలయాల్లో క్యాంపు క్లర్కులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ వ్యవహారంపై డిఈఓకు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకపోయిందన్నారు. తక్షణమే ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. డిసిఈబి సెక్రటరీగా ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా గూడూరు ఎంఈఓ-2చాలాకాలంగా విధులు నిర్వహిస్తున్నారని నిబంధనల మేరకు ఆ స్థానానికి కొత్త వారిని నియమించాలని డిమాండ్ చేశారు. గతేడాది ఈ ఏడాది స్పాట్ రెమ్యూనేషన్‌కు సంబంధించి నిధులను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి కార్డులు పంచడానికి వెళ్లి ..పెళ్లి కొడుకు మృతి



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** మరో తొమ్మిది రోజుల్లో పెళ్లి కావాల్సిన అబ్బాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన స్థానికులను కలచివేసింది మూడు ముళ్ళు ఏడడుగులు వేసి నాతి చరామి అనవలసిన నోరు మూగబోయింది వివరాల్లోకి వెళితే పాములపాడు మండలంలోని కంబాలపల్లె గ్రామా సమీపాన కర్నూలు గుంటూరు జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనం బొలెరో వాహనం ఢీకొనడంతో బైక్ పై వెళుతున్న నాగేంద్ర (24 ) అక్కడికక్కడే మృతి చెందాడు ఆత్మకూరు పట్టణంలోని వాల్మీకి నగర్ కు చెందిన కాంతారావు నాగ సుబ్బమ్మ దంపతుల చిన్న కుమారుడు నాగేంద్రకు ఈనెల 30వ తేదీన వివాహం నిశ్చయమైనది అందుకు గాను బంధువులకు పెళ్లి పత్రికలు పంచేందుకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఆత్మకూరు వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది



మృతుని తల్లి సొంత పనుల నిమిత్తం పాములపాడు వచ్చి తిరుగు ప్రయాణంలో ఆత్మకూరుకు ఆటోలో వెళుతుండగా సంఘటన స్థలంలో ఆటో నెమ్మదిగా వెళ్తున్న సమయంలో తన కుమారుని చూసి ఆటో నుండి ఒక్కసారిగా ఆటో నుంచి దూకి ఆమె చేసిన రోధనలు అక్కడ ఉన్న వారిని అంత కన్నీళ్లు తెప్పించాయి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హోరాహోరీగా ఎద్దులబండలాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని లొద్దిపల్లె గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా తెలుగు బాప్టిస్ట్ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 6పళ్ల విభాగము ఎడ్ల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈ పోటీలను రెవరెండ్ పిఎస్ జాన్ స్థానిక సంఘ కాపరి ప్రారంభించారు. ఈ పోటీలలో 10 జతల వృషభాలు పాల్గొన్నాయి. నంద్యాల జిల్లా సంజమల మండలం కావాల గ్రామానికి చెందిన గుండం చెన్నారెడ్డి వృషభాలు 5258.4 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానంలో నిలిచి రూ.60వేల నగదును గెలుచుకున్నాయి. నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన ఎం రామచంద్రారెడ్డి వృషభాలు 5244.8అడుగుల దూరాన్ని లాగి రెండవ స్థానంలో నిలిచి రూ.40వేల నగదును గెలుచుకున్నాయి. కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామానికి చెందిన ఏ వరలక్ష్మి వృషభాలు 5236.10 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానంలో నిలిచి రూ.30వేల నగదును గెలుచుకున్నాయి. పసుపల గ్రామానికి చెందిన శేఖర్, రాయల చెరువుకు చెందిన జయచంద్రారెడ్డిల ఉమ్మడి జత 5124.11అడుగుల దూరాన్ని లాగి నాల్గో స్థానంలో నిలిచి రూ.20వేలు, కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శశాంక్ శ్రేయల వృషభరాలు 5110అడుగుల దూరాన్ని లాగి ఐదవ స్థానం, గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామానికి చెందిన ఆంజనేయరెడ్డి వృషబాలు 5100అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానంలో నిలిచి రూ.8వేల నగదును గెలుచుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు దాతల సహకారంతో వరుసగా ఆరు బహుమతులు రూ.60వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.8వేలు నగదును సంఘ కాపరి, రెవరెండ్ జాన్, సంఘ పెద్దలు కె ప్రకాశం, పి సత్యాలు, ఎస్ మధుమోహన్‌ల చేతుల మీదుగా వృషభాల యజమానులకు అందచేశారు. ఈ పోటీలకు వ్యాఖ్యాతగా వాడల రామనాయుడు వ్యవహరించారు. ఈ పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలతో పాటు గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న వృషభాలు

# పర్వతారోహకుడు సురేష్‌బాబుకు ఆర్థిక చేయూత



సురేష్‌బాబుకు చెక్కు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** గోనెగండ్ల గ్రామానికి చెందిన పర్వతారోహకుడు సురేష్‌బాబుకు ప్రోత్సాహం కింద జియో మైసూర్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.1లక్ష ఆర్థిక చేయూతను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సోమవారం తన చాంబర్‌లో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేపాల్ దేశంలో ప్రపంచంలోనే ఎత్తైన 7వ శిఖరమైన దౌలగిరి శిఖరాన్ని అధిరోహించేందుకు భారతదేశంలోనే అతి చిన్న వయస్కుడైన పర్వతారోహకుడు సురేష్ మన జిల్లావాడు కావడం మనందరికి గర్వకారణమన్నారు. ఇప్పటివరకు సురేష్ 25శిఖరాలను అధిరోహించడమే కాకుండ అతితక్కువ సమయంలో మనకున్న ఏడు కండాలలోని ఐదు కండాలలో ఎత్తైన శిఖరాలను అధిరోహించిన వ్యక్తిగా రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. జెసి, డిఆర్ఓ, పొల్యూషన్ అధికారి కిషోర్‌రెడ్డి, జియో మైసూర్ కంపెనీ ప్రతినిధి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

**మెగా డీఎస్సీ పేరుతో జగన్ యువతను మోసం చేశారు - ఎమ్మెల్యే బీవీ**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం**



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమ యంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 16 వేల మెగా డీఎస్సీ పోస్టుల భర్తీకి విడుదల చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకు న్నారని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నా రు. సోమవారం స్థానిక కుర్ని కల్యాణ మండపం లో డీఎస్సీ అభ్యర్థులతో కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడు తూకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశార న్నారు. వైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల పట్ల ఎమ్మిగనూరు ప్రజల తరుపున సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలి పారు. పాస్టర్లకు ఐదు వేలు, మెప్మా ఆర్పిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని సరిదిద్దుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయల సీమ ప్రాంతంలో డీఎస్సీ పోస్టులు అత్యధికంగా రావడం సంతోషకరమన్నారు. టిఎన్ఎస్ఎఫ్ నా యకులు టిడిపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్యాపిలి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీలు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటి, పతకాలు సాధించడం గర్వంగా ఉందని హెచ్ఎం యు.సరళాదేవి అన్నారు. 2024-2025 రాష్ట్ర స్థాయిలో జరిగిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొన్న విద్యార్థినీలు ప్రతిభను చాటారన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల నందు ఏర్పాటు చేసిన విద్యార్థినీల అభినందన సభలో హెచ్ఎం యు.సరళాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో విద్యార్థినీలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత నెల 24-11-2024వ తేది నుండి 30-11-2024వ తేది వరకు గుజరాత్‌లోని రాజ్‌కోట్ నందు జరిగిన 68వ జాతీయ స్కూల్ గేమ్స్ నందు విద్యార్థినీలు కే.వైశాలీ(10వ తరగతి) రాష్ట్రస్థాయి స్విమ్మింగ్‌లో రెండు బంగారు పతకాలు, బి.సురేఖ స్విమ్మింగ్‌లో వెండి, కాంస్య పతకాలు, ఎం.అర్చన స్విమ్మింగ్‌లో కాంస్య పతకం, ఎం.వెంకటేశ్వరీ సైక్లింగ్ విభాగంలో కాంస్య పతకాలను సాధించారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ జి.విజయలక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

- కూటమి ప్రభుత్వ నాయకుల అసత్యమాటలు నమ్మకండి.. ఎంఎల్ఏ విరుపాక్షి ..
- బాదిత కుటుంబానికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపిన ఎంపి,టిడిపి నాయకులు..



ఈరన్న కుటుంబానికి 5లక్షల చెక్కును అందిస్తున్న ఎస్వీ, ఎంఎల్ఏ విరుపాక్షి,శ్రీదేవి,శశికళలు,

**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు మండలంలోని అరికెర గ్రామానికి చెందిన పీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి వీరేష్ ను టిడిపి నాయకులు దారుణంగా ఫీల్డ్ అసిస్టెంట్ పదవికోసం హత్య చేశారు.అయితే భాదిత కుటుంబానికి వైసిపి పార్టీ అండగా ఉండి హత్యకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపామని ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి,వైసిపి జిల్లా అద్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డిలు తెలిపారు.ఈసందర్భంగా సోమవారం అరికెర గ్రామంలో ఇటీవల హత్యకు గురి కాబడ్డ కురువ వీరేష్ కుటుంబానికి వైసిపి అధినేత జగనన్న ఆదేశాల మేరకు 5లక్షల చెక్కును అందించడానికి జిల్లా అద్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో ఎంఎల్ఏ విరుపాక్షి,మాజీ ఎంఎల్ఏ కంగాటి శ్రీదేవి,జిల్లా మహిళా అద్యక్షురాలు శశకళ కృష్ణమోహన్, తెర్నేకల్ సురేంద్రరెడ్డి లు అరికెర గ్రామానికి వైసిపి నాయకులతో కలిసి చేరుకొని భాదిత కురువ బండారి ఈరన్న కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీరేష్ కుటుంబాన్ని వైసిపి అధినేత వైఎస్ జగనన్న పరామర్శించడానికి వస్తున్నారన్న సమాచారం తె లుసుకున్న టిడిపి నాయకులు ఆగమేఘాల మీద భాదిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 వేల చెక్కును అందించి ఇంట్లో ఉద్యోగం కల్పిస్తామని కల్లిబొల్లి మాటలు చెప్పారని మృతుడు మరణించి మూడు నెలలు అవుతున్నా ఇంతవరకు భాదిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం, ఎంపి ఆధుకోలేకపోయారని అన్నారు. పీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను కేవలం ఉద్యోగం కోసం చంపిన టిడిపి నాయకులు ఇప్పుడు అమాయకురాలైన తల్లి,భార్య, పిల్లలకు మాయమా టలు చెప్పి తప్పించుకున్నారని అన్నారు. భార్యకు ఇస్తానన్న అంగన్ వాడి ఉద్యోగం ఏమైందని వారు ప్రశ్నించారు.అలాగే వైసిపి కార్యకర్తలపై, నాయకులపై ఎవరు దాడులకు పాల్పడినా ప్రతికార చర్య ఉంటుందని వారు హెచ్చరించారు.అనంతరం వైసిపి మహిళా నాయకురాళ్లు మాజీ ఎంఎల్ఏ శ్రీదేవి, శశికళ కృష్ణమోహన్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఎక్కడ చూసినా అఘాయి త్యాలు చేస్తున్నారని భాదితుడి భార్యకు ఉద్యోగం ఇప్పిసామని మాట ఇచ్చిన టిడిపి నాయకులు ఇంకా ఎప్పుడు ఇప్పిస్తారని అమెకు అండగా వైసిపి పార్టీ ఉంటుందని అన్నారు. వైసిపి నాయ కులు శేషప్ప, అరికెర వీరేష్,మల్లికార్జున, భాస్కర్‌నాయుడు, జడ్పిటిసిలు కిట్టు,దొరబాబు, మారయ్య, నాగప్ప, అనిల్‌రెడ్డి,బాబు,గిరి, నాగేంద్ర, భాష,రాజు, రాముడు,వెంకటేష్, మాదాసికురువ సంఘం పరిరక్షణ సమితి రాష్ట్ర అద్యక్షులు బోలె పెద్దయ్య, మాదాసి కురువ సంఘం సమన్వయకర్త తిమ్మప్ప, రాష్ట్ర ప్రాదాన కార్యదర్శి కుమ్మగొడ రాజు,కడియాల శివప్రసాద్‌కప్పల చంద్రశేఖర్, ఉచ్చీరప్ప లు పాల్గొన్నారు.

# తల్లి, భార్య చేతిలో వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో తల్లి, భార్య కలిసి కొట్టిన దెబ్బలు తాళలేక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, జూపాడు బంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గొల్ల రాముడు గొల్ల కుమారుడు సుధాకర్ (34) లారీ డ్రైవర్‌గా పని చేసేవాడు. మద్యానికి బానిసై డబ్బు కోసం తల్లి, భార్యను కొట్టేవాడు. అతని తల్లి గోవిందమ్మ ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం ఊరికి వెళ్లి సుమారు రాత్రి 9 గంటలకు తరిగోపుల గ్రామానికి తిరిగి వచ్చింది. అదే రోజు రాత్రి సుధాకర్ తల్లి గోవిందమ్మ, భార్య సుమిత్రతో గొడవపడటంతో తల్లి, భార్య ఇద్దరు కలిసి కట్టెలతో సుధాకర్‌ను కొట్టగా దెబ్బలు తాళలేక రాత్రి 10 గంటలకు మృతి చెందాడు. తరిగోపుల విఆర్ఓ చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నందికొట్కూరుకు తరలించినట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కాటసాని వ్యాఖ్యలు హాస్యాస్పదం

**– 31వ వార్డు టిడిపి నాయకులు గుణంపల్లి శ్రీనివాసరెడ్డి**



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు అధికార పార్టీ వైపు ఉన్నారంటూ మాజీ ఎమ్మెల్యే,వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంబూపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కల్లూరు 31వ వార్డు టిడిపి నాయకులు గుణంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటసాని రాంభూపాల్‌రెడ్డి గతవారం గురువారం రోజు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన జంగం కేధార్ ఈశ్వరయ్యకు చెందిన రూ. 8కోట్లు విలువ చేసే భూమిని కేవలం రూ. 10లక్షలకు కాటసాని అనుచరులు తీసుకోవాలని చూశారని, వైసిపి అధికారంలో ఉన్న సమయంలో 2020లో ఈ వివాదం మొదలైందన్నారు. పోచ ప్రవీణ్‌రెడ్డి, డి వెంకట రమణయ్య, గుంటూరు జోస్న, టివి రమణ, గంగాధర్ బాబు మరికొందరు కలిసి కేధార్ ఈశ్వరయ్య భూమిని తక్కువ ధరకే మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడికి అమ్మి వేశారన్నారు. అప్పట్లో తాను కూడా ఆ మోసంలో భాగస్వామిగా ఉన్నానని తెలిపారు. కానీ జరుగుతున్న మోసాన్ని గుర్తించి బయటకు వచ్చి కేధార్ ఈశ్వరయ్యకు తెలియజేశానని చెప్పారు. అయితే నా వల్ల కేధార్ ఈశ్వరయ్యకు నష్టం జరుగకూడదని అతనికి అండగా నిలిచి 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. వైసిపి అధికారంలో ఉండడంతో మా ఫిర్యాదులను బుట్టదాఖలు కాగా కోర్టు ద్వారా ప్రైవేటు కేసు వేయించి వారిపై కేసు నమోదయ్యేలా ఆ రోజు పోరాటం చేశామన్నారు. అనంతరం తనపై పోచ వెంకటస్వామిరెడ్డి తదితరులు కట్టెలతో దాడి చేసి హత్యాయత్నం చేశారని పేర్కొన్నారు. దీనిపై కూడా ఫోర్త్ టౌన్‌లో కేసు నమోదైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితుడికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నామని ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. పోలీసులు ఎవరి పక్షంలో ఉన్నారో అర్థం అవుతుందన్నారు. 29వ వార్డు ఇంచార్జ్ ఎస్‌కె శ్రీనివాసరావు మాట్లాడుతూ 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐ తెలుగుదేశం పార్టీ చొక్కా వేసుకోవాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి చెప్పడం సరికాదని, ఓ మంచి అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అమలవుతుందని అలాంటి పోలీసులపై కాటసాని మాట్లాడడం సరికాదన్నారు. గతంలో జి శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడం జరిగిందని వెంటనే పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు టిడిపి ఇంచార్జ్ పుల్లన్నగౌడ్ పాల్గొన్నారు.

# ఎంపీ వినతుల స్వీకరణ



ఎంపీ కార్యాలయంలో హిజ్రాలకు చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రంలోని ఎంపీ కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి ఎంపీ బైరెడ్డి శబరి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలు, డిప్యూటేషన్లపై తాత్కాలిక నిషేధం ఉందని ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే నాకు విన్నవించుకున్న వారికి న్యాయం జరిగేలా చేస్తానని కొందరు ఉద్యోగులకు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి హామీనిచ్చారు ఇటీవల ఆధునీకరణ పేరుతో నంద్యాల రైల్వే స్టేసన్ ముందు ప్రధాన రహదారి పక్కన ఉన్న చిరు వ్యాపారులు మా దుకాణాలు రైల్వే అధికారులు తొలగించడంతో సుమారు 60 కుటుంబాలు వీధిపాలయ్యాయని, న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశ్రయించారు. వెంటనే రైల్వే అధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఆధునీకరణ పేరుతో పేదల కడుపుకొట్టవద్దని బాధితులకు న్యాయం చేయాలని కోరగా తాత్కాలిక తోపుడుబండ్లు పెట్టుకుని చిరు వ్యాపారం చేసుకొనేలా పరిష్కారం చూపారు. లోకల్, నాన్‌లోకల్ సమస్యపై నంద్యాల హిజ్రాల మధ్య తరుచూ గొడవలు పడుతున్నామని మాకు న్యాయం చేయాలని ఎంపీని కోరారు. అనంతరం హిజ్రాలకు చీరెలను పంపిణీ చేశారు. దివ్యాంగులు మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు ఇవ్వాలని అడుగగా అవసరమైన మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు ఎంపీ నిధుల విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు సాయంత్రం వరకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులను స్వీకరించారు. ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు కృషి చేసిన ఉమ్మడి ప్రభుత్వంకు కృతజ్ఞతలుగా ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎంపీ శబరి చేతుల మీదుగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# గురురాజాలో గ్లోరీగాల–2025 అవార్డు ఫెస్ట్

**– ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**



ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నృత్యం



మాట్లాడుతున్న దస్తగిరిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఓపెన్ ఆడిటోరియంలో అవార్డు ఫెస్ట్ 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, డాక్టర్ రవికృష్ణ, మౌలాలిరెడ్డిలు విచ్చేశారు. 2024025 విద్యా సంవత్సరం గాను విద్యార్థులు నేషనల్ స్టేట్ లెవెల్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన 85మంది విద్యార్థులకు జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సివి రామన్ సైన్స్ స్టేట్ ఒలంపియాడ్, యూనిఫైడ్ కౌన్సిల్ మ్యాచ్ ఒలంపియాడ్, ఐఎన్‌టిఎస్ఓ, క్యాట్ నేషనల్ స్టేట్‌లెవెల్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో అన్ని అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14మంది విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్ అవార్డు, మెమోంటో ప్రధానం చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేషనల్ స్టేట్ లెవెల్‌లో బాల్ బ్యాడ్మింటన్ , ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, బేస్‌బాల్, చెస్, ఫెన్సింగ్‌లో సెలెక్ట్ అయిన 25మంది విద్యార్థులకు మెడల్స్ అందజేసి వారి విజయాలు ప్రశంసించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన 28 విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల విజయాలు అద్భుతమని ప్రతి విద్యార్థిలో ఏదో ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యమని తెలియజేస్తూ చైర్మన్ దస్తగిరిరెడ్డి విద్యార్థుల విజయాలు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# స్మశానం దగ్గరికి వెళ్లేందుకు దారి చూపండి



వినతిపత్రం అందిస్తున్న పార్టీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బోడెమ్మనూరు గ్రామంలో స్మశానం వద్దకు వెళ్లేందుకు సరైన దారి లేక ప్రజలు తీవ్ర అవస్తలు పడుతున్నారని మండల బీజేపీ అధ్యక్షులు శ్రీరామ్ కుమార్ అధికారులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామం నుంచి బయటకు వచ్చిన తరువాత అర కిలో మీటరు దూరంలో ఉన్న స్మశానం వద్దకు వెళ్లేందుకు వరి పొలాలు ఉండటం వల్ల ఆ పొలం గెట్టు మీద మృతదేహాన్ని తీసుకుని నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరాములు, సురేష్, బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి




రక్తదానం చేస్తున్న వ్యవసాయ విద్యార్థులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి రక్తదానంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆ రక్తం ఉపయోగపడుతుందని అన్నారు. ఒక మనిషి జీవితాన్ని రక్షించిన వారమవుతామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, మాధవి, ప్రొఫెసర్లు డా. ఉమా మహేశ్వరీ, డా. గణేష్, డా. గీతా శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# జిడియస్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలి

**– ఆల్‌ఇండియా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

**కోసిగి మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా తపాలశాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆల్‌ఇండియా అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో జిడియస్ గురించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2 లక్షల 63మంది ఉద్యోగులు పనిచేస్తున్నార న్నారు. బ్రిటీష్ కాలం నుండి వెట్టిచాకీరిలు చేస్తూ ఎలాంటి ఉద్యోగభద్రత కల్పించలేదన్నారు. భారతీయ యూనియన్ బిఎంయస్‌కు అనుబంధంగా ఉంటూ జిడియస్‌లో సమస్యల కోసం కేంద్రప్రభుత్వంతో పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా స్పందించి జిడియస్ ఉద్యోగులను రెగ్యులర్ చే యాలన్నారు. జిడియస్‌లు గోపాలస్వామి, జిలానిభాష, రామ్‌ప్రసాద్, పరు శురాముడు,రాజు,గోవిందు,సుధాకర్,భాస్కర్‌రెడ్డి, సుధకార్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రాజికా సత్యప్రపూర్ణ ఉచితంగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. సోమవారంనాడు కళాశాలలో 73మంది రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కళాశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్థిని వైష్ణవి 470మార్కులకు గాను 460మార్కులు, హెచ్.ఈ.సి గ్రూపు నుండి ఎస్. షాహీనా పర్విన్ 500లకు 480 మార్కులు సాధించి జిల్లా ర్యాంకర్లుగా నిలిచారని జిల్లా ర్యాంకులు సాధించిన విద్యార్థినీలను అందుకు కారణమైన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు.

# వైభవంగా ఉమామహేశ్వరులకు పల్లకీ సేవ



**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. స్వామి వారు ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ మహేశ్వరెడ్డి దంప తులు ,ఆలయ ఈ.ఒచంద్రుడు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



# మా మూడేళ్ల గౌరవవేతం ఇప్పించండి

**ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన ఎంపీటీసీలు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గత మూడేళ్లుగా మాకు ప్రభుత్వ ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇవ్వడం లేదు ఇప్పటికైనా మాకు ఇప్పించండని ఎంపీడీవో మణిమంజరిని గోనెగండ్ల మండల ఎంపీటీసీలు మద్దయ్య, రజియా సుల్తానా, ముదీరమ్మ, బీరమ్మ, సుదాకర్, రవూఫ్, పుష్పా, వెంకటరామిరెడ్డి కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వారు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీటీసీలు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికి మేము ఎంపీటీసీలుగా ఎన్నికైవ నాలుగేళ్లు పూర్తి అవుతుందని మాకు కేవలం ఒక్కఏడాది గౌరవ వేతనం మాత్రమే విడుదల అయిందని మిగతా మూడేళ్ల వేతనం అందలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

# గాలి వానకు అరటి పంట ధ్వంసం

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండలంలో ఆదివారం సాయంత్రం గాలితో కుడిన జోరు వాన కురిసింది. ఈ క్రమంలో మండల పరిధిలోని కోయిలకొండలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు తాను కౌలుకు తీసుకొని అరటి పంటను సాగు చేసిన పొలంలో వేసిన అరటి పంట ధ్వంసం అయిందని ఆ గ్రామ రైతు చంద్రశేఖర్ గౌడు తెలిపారు.నాలుగు ఎకరాలలో పంట సాగుకు దాదాపుగా రూ.8 లక్షల పెట్టుబడి ఖర్చు చేసినట్లు బాధిత రైతు తెలిపాడు.పంట చేతికి అందే సమయంలో గాలి వాన వచ్చి భీభత్సం సృష్టించిందని ఆయన వాపోయారు.ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులు సహకరించాల్సిందిగా బాధిత రైతు కోరారు.



# 23వ వార్డు అధ్యక్షులుగా సోమల గూడూర్ బాష

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక 23వ వార్డు టీడీపీ అధ్యక్షులుగా సోమల గూడూర్ మహబూబ్ బాషా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వార్డు కమిటీల ఎన్నికల్లో భాగంగా మహబూబ్ బాషాకు మెజార్టీ రావడంతో ఎంపికయ్యారు. వీరితోపాటు అనుబంధ సంఘాలలో మరో 20 మందిని కమిటీలో తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వార్డు కమిటీతోనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు.వార్డు టీడీపీ నాయకులు అడ్వకేట్ రషీదుల్లా, టీ స్టాల్ చంద్ర, బుగిడె నాగరాజు, సురేష్, మూర్తి స్వామి, తరుణ్, రామలింగుడు, విశ్వనాథ్, అల్లాబకాష్, ఇమ్రాన్, భీమన్న, లక్ష్మీదేవి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



23వ వార్డు నూతన కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే బీవీ

# మండలంలో పిజిఆర్ఎస్ నిర్వహణ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సోమవారం పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈకార్యక్రమం ద్వారా వేరు వేరుగా ఇటు తహశీల్దార్, అటు ఎంపీడీఓ కార్యాలయాలలో మండల అధికారులు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామనిఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఇంచార్జి తహశీల్దార్ పురు షోత్తమ్ముడు, ఎంపీడీఓ. రాణెమ్మ, ఆర్డబ్లీవిఎస్ ఏఈ గోనెనాయక్, మండల వ్యవసాయాధి కారి జి. మల్లేష్ కుమార్, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, హౌసింగ్ ఏఈ సుమంత్,ఉపాధి హామీ ఏపీఓ. రామన్న తదితరులు పాల్గొన్నారు.



మండలంలో పిజిఆర్ఎస్ పాల్గొన్న మండల అధికారులు

# పశుగ్రాసం తరలిస్తున్న ట్రాక్టర్‌కు షార్ట్‌సర్క్యూట్

★తప్పిన ప్రమాదం .. ★ట్రాక్టర్ వారి వల్లే ప్రమాదాలు



ట్రాక్టర్ నుండి కిందకు తోసిన నిప్పుతో ఉన్న గ్రాసం

**నందవరం,మేజర్‌న్యూస్ :** తుంగభద్ర నది చెంతన రబీ సాగులో పండిన పశుగ్రాసం తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగిలి నిప్పు అంటుకుంది.. ఈ ప్రమాదంలో ఎటువంటి దుర్ఘటన చోటుచేసుకోలేదు.. ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆదివారం నందవరం మండలం నాగులదిన్నె గ్రామ సమీపంలో గూడూరు మండలం వైపుకు పశువులకు గడ్డి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.. ట్రాక్టర్ డ్రైవర్‌ను గ్రామస్తులు అప్రమత్తం చెయ్యడంతో రోడ్డుపైనే గడ్డి అంతా ట్రాలి ఎత్తేసి కిందకు వేశారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తం అయి వెంటనే విద్యుత్‌సరఫరాను తీసివేయడంతో పెనుప్రమాదం తప్పింది.. పశుగ్రాసం తరలించే క్రమంలో ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు ఎత్తుగాను, రోడు ఎంత ఉంటే అంత వెడల్పుగాను గ్రాసాన్ని వేసుకోవడంతోనే ఈలాంటి అగ్నిప్రమాదాలే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అధికారులు హెచ్చరించినా ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది.. ఇరుకైన రోడ్లు ఉంటే వచ్చిపోయే వాహనదారులకు ఆటంకాలు కలుగుతున్నాయి.. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్రాక్టర్ యజమానులు గ్రాసం తరలించే క్రమంలో ఎత్తు వెడల్పు తగ్గించుకుని గ్రాసం వేసుకుని రావడంతో లాంటి ప్రమాదాలు జరగవని గమనించుకోవాల్సి ఉంది.. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అవగాహన కలిపించడం చాలా అవసరం అనే చెప్పవచ్చు.

# ప్రశాంతంగా అరవతగతి ప్రవేశ పరీక్ష

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ 2025-26 విద్యా సంవత్సరానికి ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవతరగతి ఖాళీలను భర్తీ చేయుటకుగాను ఫ్రిబ్రవరి 25నుండి మర్చి 30వరకు ఆన్లైన్ దరఖాస్తులు కోరడమైంది. అందుకు సంబందించిన ప్రవేశ పరీక్ష సోమవారం నిర్వహించగా అందుకు మండలంలో మొత్తం 82మంది విద్యార్థుల హాజరు కావాల్సి ఉండగా 71మంది విద్యార్థులు హాజరయ్యారు11మంది విద్యార్థులు గై హాజరైయారని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ మోహన్ తెలిపారు.



ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

# శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి హుండీ లెక్కింపు

**- తగ్గిన హుండీ ఆదాయం**



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీ, శాశ్వత హుండీలను ఆలయ ప్రాంగణంలో సోమవారం లెక్కించారు. ఆలయ ఈఓ సాయికుమార్ పర్యవేక్షణలో తనిఖీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి సమక్ష్యంలో లెక్కింపును నిర్వహించారు. సుమారు రూ.11,21,770లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ తెలిపారు. గత సంవత్సరం రూ.11,64,901లు రాగా ఈ సంవత్సరం రూ.43,131లు ఆదాయం తగ్గినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మెన్ నారాయణ రెడ్డి, టీడీపీ నాయకులు రమణా రెడ్డి, దొరబాబు రెడ్డి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ హోంను తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని మిలిటరీ కాలనీ నందు గల ఇన్ఫాన్ జీసస్ (అభయగిరి) చిల్డ్రన్స్ హోంను జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ది సూచనల మేరకు సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి, ఎల్ఎస్‌యుసి కమిటీ సభ్యులు శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్లు కలిసి తనిఖీ చేశారు. ఆశ్రమంలోని నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని రికార్డులను, పరిశుభ్రతను పరిశీలించారు. వారికి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు. వారికి న్యాయ సహాయ, సహకారాలు అందిస్తామని తెలియజేశారు.



సమస్యలు తెలుసుకుంటున్న లీలా వెంకట శేషాద్రి తదితరులు

# కౌలు గుర్తింపు కార్డులు తప్పనిసరి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం విఆర్ఓలతో తహశీల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని విఆర్ఓలకు తెలిపారు. ఈ కార్డుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సీడి విత్తనాలు, ఎరువులు పొందవచ్చని అన్నారు. అలాగే పంటలు కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునే సౌకర్యం ఉంటుందని తెలిపారు. పంట నష్టం జరిగితే పంట నష్టపరిహారం అందుతుందని తెలిపారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజిత్ కుమార్ రెడ్డి, రామకృష్ణా, విఆర్ఓలు చక్రధర్, సుగుణపాల్, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ సచివాలయ సిబ్బందికి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందిలో ఒకరిని ఎన్నుకుని 13 సచివాలయాల సిబ్బందికి విపత్తు నిర్వహణపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డిలు తెలిపారు. ఈ నెల 22,23,24 తేదీల్లో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రతి శాఖ వారు విపత్తు సమయాల్లో చేపట్టాల్సిన చర్యల గురించి సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ సమన్వయ సమావేశం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అనుబంధ శాఖలు మహిళా సమాఖ్య ఎఫ్ఈఓల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల కోసం గ్రామస్థాయిలో పెరటి తోటలు, ఏటిఎం, ఏ గ్రేడ్ మోడల్స్‌ను అభివృద్ధి చేయాలని వారు సూచించారు. రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎం.డి.ఎస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకులు రాజశేఖర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేందర్ రెడ్డి, సెర్ప్ ఏపిఎం అద్దంకుల శ్రీనివాసులు, బాలరాజు, అదనపు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ కలాం, ఎన్.ఎఫ్.ఎ రవీంద్రాచారి, రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

(గత సంచిక తరువాయి.....)

**91.** x-4y=5 **అనే సమీకరణానికి**

1. సాధన లేదు.
2. ఒకే సాధన కలదు.
3. రెండు సాధనలు కలవు.
4. అనంతమైన సాధనలు ఉన్నాయి.

**92. (-2, -4) మరియు (3,-2) బిందువుల మధ్య దూరం (యూనిట్లలో)**

1. రూట్ 23 2. రూట్ 29
3. 7 4. 9

**93. క్రింది పౌనఃపున్య విభాజన పట్టికలో మధ్యగత తరగతి**

| మార్కులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|
| 0-10 | 12 |
| 10-20 | 18 |
| 20-30 | 20 |
| 30-40 | 6 |
| 40-50 | 3 |

1. 20-30 2. 30-40
3. 0-10 4. 10-20

**94. భూమి వ్యాసం 12756000మీ. అను వాక్యంలో కనబడే సంఖ్య ప్రామాణిక రూపం**

1. $1.2756\times10^{7}$మీ
2. $12.756\times10^{6}$మీ
3. $1.2756\times10^{6}$మీ
4. $12.756\times10^{7}$మీ

**95. త్రిభుజము ABC లో ఒక మధ్యగత రేఖ AM అయితే క్రింది వానిలో అసత్య ప్రవచనాన్ని గుర్తించండి.**

1. AB+BC+CA>AM
2. AB+BC+CA>2AM
3. AB+BC+CA<2AM
4. AB+BC>CA

**96. ప్రకటన : 10 సెం.మీ. భూ వ్యాసార్థం, 9 6/11 సెం.మీ. ఎత్తు కల్గిన శంఖువు ఆకార పాత్ర 1 లీటరు నీటిని ఇముడ్చుకోగలదు.**

కారణం : శంఖువు ఆకార పాత్రల ఘనపరిమాణాన్ని V= 1/3 ..... $r^2h$ సూత్రాన్ని ఉపయోగించి కనుగొంటాము.

1. ప్రకటన మరియు కారణం రెండూ సత్యం మరియు కారణం ప్రకటన యొక్క సరైన వివరణ
2. ప్రకటన అసత్యం కాని కారణం సత్యం.
3. ప్రకటన సత్యం కాని కారణం అసత్యం.
4. ప్రకటన మరియు కారణం రెండూ అసత్యం.

**97.** 2a+3b, b-a, 4a-2b **భుజాలుగా కలిగిన త్రిభుజ చుట్టుకొలత**

1. 5a+2b 2. 5a-2b
3. 3a-4b 4. 4a-3b

**98. ఒక త్రిభుజం యొక్క భుజాల కొలతలు 9 సెం.మీ., 12 సెం.మీ., మరియు 15 సెం.మీ. అయితే త్రిభుజ వైశాల్యం (చదరపు సెం.మీ.లలో)**

1. 48 2. 50
3. 54 4. 60

**99. భావజ్ఞ తన దీర్ఘ చతురస్రాకార పొలమును ఇనుప తీగతో మూడుసార్లు చుట్టదలచింది. ఆ పొలము యొక్క కొలతలు 7 2/3× 5 3/7 మీ.గా ఉన్నవి. అయిన ఆమె కొనవలసిన ఇనుప తీగ పొడవు (మీ.లలో)**

1. 13 2/21 2. 26 4/21
3. 78 4/7 4. 39 2/7

**100. 52 పేక ముక్కల కట్టనుండి ఒక పేకముక్కను తీసిన అది ముఖకార్డు రాకపోవటానికి గల సంభావ్యత**

1. 3/13 2. 4/13
3. 6/13 4. 10/13




**101.ఎ) ఒక ప్రయోగంలో ఒక ఘటన ఎప్పుడూ సాధ్యపడకపోతే దానిని ఖచ్చిత ఘటన అంటారు.**

**బి) ఒక ప్రయోగంలో అన్ని ఘటనల సమ్మేళనము ప్రతి రూప ఆవరణ అయిన వాటిని పూర్ణ ఘటనలు అంటారు.**

1. ఎ సత్యం, బి సత్యం
2. ఎ అసత్యం, బి అసత్యం
3. ఎ సత్యం, బి అసత్యం
4. ఎ అసత్యం, బి సత్యం

**102.114. 109, 104...... అంకశ్రేఢిలో ఎన్నవ పదం మొదటి ఋణాత్మక పదం**

1. 23వ 2. 24వ
3. 26వ 4. 25వ

**103.సింధూలోయ నాగరికత ప్రజలు (క్రీ.పూ. 3000 కాలంలో) నిర్మాణాలలో వాడిన ఇటుకల పొడవుఃవెడల్పుఃమందముల నిష్పత్తి**

1. 3ః2ః1 2. 4ః3ః1
3. 4ః2ః1 4. 4ః3ః2

**104.** B⊂ A అయితే (a) AUB=A, (b) B-A=.ϕ (c) A∩ B=B

1. 'ఎ' మాత్రమే సత్యం
2. 'ఎ' మరియు 'బి' లు మాత్రమే సత్యం
3. 'బి' మరియు 'సి' మాత్రమే సత్యం
4. ఎ,బి మరియు సిలు సత్యం

**105.(9,4), (7,3), (6,1) మరియు(P,2) లు సమాంతర చతుర్భుజ శీర్షాలు. అయితే P విలువ**

1. 3 2. 5
3. 8 4. 9

**106.ఒక స్థంభం అడుగు భాగం నుండి 9 మీ. దూరం లో గల ఒక బిందువు నుండి ఒక బాలుడు స్థంభం పైకొన 30 డిగ్రీల ఊర్ధ్వకోణం చేస్తున్నట్లుగా గమనించాడు. ఆ స్థంభం ఎత్తు (మీటర్లులో)**

1. 4.5 2. 3రూట్3
3. 9రూట్3 4. 9/2 రూట్3

**107.ఒక వర్తకుడు రూ. 5000 పై వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) 6%కు బదులుగా 12% విధించెను. అతను అదనంగా చెల్లించిన మొత్తం**

1. రూ.300 2. రూ. 350
3. రూ.400 4. రూ.600

**108.** $\log_{0.001}0.0001 =$

1. 0.1 2. 1
3. 10 4. 4/3

**109.ఒక వృత్తాకార తోట చుట్టూ వృత్తాకార (కంకణాకార) బాట ఉన్నది. ఆ బాట యొక్క బయటి వృత్త వ్యాసార్థం 10మీ. మరియు లోపలి వృత్త వ్యాసార్థం 9మీ. అయిన ఆ బాట వైశాల్యం చ.మీ.లలో**

1. 59 5/7 2. 41.8
3. 60 4. 41 6/7

**110.ఒక కోణం దాని పరావర్తన కోణంలో 5/19 వ భాగం అయిన దాని పూరక కోణం**

1. 15డిగ్రీలు 2. 30డిగ్రీలు
3. 45డిగ్రీలు 4. 60 డిగ్రీలు

**111.ప్రవచనం -1ః 22457 సంఖ్యకు 5 కలుపగా అది 11చే నిశ్శేషంగా భాగించబడును.**

**ప్రవచనం-2 ః ఒక సంఖ్య 11చే భాగించవలెనన్న అందలి అంకెల మొత్తం 11 చే భాగించబడాలి.**

1. ప్రవచనం-1 సత్యం, ప్రవచనం 2 సత్యం
2. ప్రవచనం-1 అసత్యం, ప్రవచనం-2 అసత్యం.
3. ప్రవచనం-1 సత్యం, ప్రవచనం-2 అసత్యం.
4. ప్రవచనం-1 అసత్యం, ప్రవచనం-2 సత్యం

**112.** $2\tan 60^0/(1+\tan^2 30^0)$ **విలువ**

1. $\sin 60^0$ 2. $\cos 60^0$
3. $3\sin 60^0$ 4. $3\cos 60^0$

**113.ఒక తరగతి గది విద్యార్థి నాయకుడిని ఎన్నుకొనే క్రమంలో ఈ క్రింది కేంద్రీయ స్థాన కొలత స్వీకరించబడుతుంది.**

1. మధ్యగతము 2. బాహుళకం
3. సగటు 4. వ్యాప్తి

**114.ఒక కారు 40 కి.మీ./గంట వేగంతో ప్రయాణించిన గమ్యాన్ని చేరటానికి 2 గంటల 30 నిమిషాలు సమయం పడుతుంది. ఇదే దూరాన్ని 60కి.మీ. /గంట వేగంతో ప్రయాణిస్తే పట్టు కాలం?**

1. 1 గంట 20 ని॥లు
2. 1 గంట 30 ని॥లు
3. 1 గంట 40 ని॥లు
4. 1 గంట 50 ని॥లు

**115. సరియైన వాక్యాన్ని గుర్తించండి.**

1. అభివాహినాడి మెదడు నుండి సమాచారాన్ని శరీర భాగాలకు చేరవేస్తుంది.
2. సహసంబంధ నాడిని చాలకనాడి అంటారు.
3. ప్రతీకార చర్యలను మెదడు నియంత్రిస్తుంది.
4. అపవాహినాడి మెదడు నుండి సమాచారాన్ని శరీరభాగాలకు చేరవేస్తుంది.

**116. విద్యార్థుల స్వభావం, వారి విభజనలను తెలుసుకోవటానికి ఉపయోగపడనిది**

1. మధ్యగతం 2. వ్యాప్తి
3. ప్రామాణిక విచలనం
4. మాధ్యమిక విచలనం

**117. 'సర్ ఐజాక్ న్యూటన్' రచించని గ్రంథం**

1. న్యూథియరీ అబౌట్ లైట్ & కలర్స్
2. యూనివర్సల్ అర్థమాటిక్
3. ది మ్యాథమెటికల్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ నాచురల్ ఫిలాసఫి
4. ది యూనిట్ ఆఫ్ నాలెడ్జ్

**118. ఒక విద్యార్థి కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో దూరదర్శన్‌లో తన తరగతికి చెందిన పాఠాలు చూసాడు. అతనిలో జరిగే అభ్యసన శాతం**

1. 90% 2. 80%
3. 50% 4. 30%

**119. రాజు తరచుగా పత్రికలలోని శాస్త్రీయ అంశాలను చదువుతున్నాడు. అతను ప్రదర్శిస్తున్న జీవశాస్త్ర బోధనా విలువ**

1. బౌద్ధిక విలువ
2. ఉపయోగాత్మక విలువ
3. క్రమశిక్షణ విలువ
4. విరామ సమయ సద్వినియోగ విలువ

**120. 'డయోరమాలు' ఈ విధమైన బోధనా ఉపకరణాలు**

1. ద్విమితీయ బోధనా ఉపకరణాలు
2. త్రిమితీయ ఉపకరణాలు
3. బహుళమాధ్యమ ఉపకరణాలు
4. కృత్యాధారిత ఉపకరణాలు

**121. 'విద్యా లక్ష్యాల సాధనకు పాఠశాల ఉపయోగించే మొత్తం అనుభవాలను పాఠ్య ప్రణాళిక అంటారు' అని నిర్వచించినది**

1. మన్రో 2. అల్బర్ట్-అల్బర్ట్
3. శామ్యూల్ 4. కన్నింగ్ హెూమ్

**జవాబులు :**

91)4, 92)2, 93)4, 94)1, 95)3,
96)1, 97)1, 98)3, 99)3, 100)4,
101)4, 102)2, 103)3, 104)4, 105)3,
106)2, 107)1, 108)4, 109)1, 110)1,
111)3, 112)3, 113)2, 114)3, 115)4,
116)1, 117)4, 118)3, 119)4, 120)2,
121)1


## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.



వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

# నిర్ణీత గడువులోపు.. సమస్య పరిష్కరించాలి

● సిఎంఓ కార్యాలయం నుండి వచ్చిన అర్జీలు జాప్యం కాకూడదు

● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయనా ఆడిటోరియం నందు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. డిఈఓ లాగిన్‌లో 14రోజుల నుండి రెండు అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, సిడిపిఓ కార్యాలయంలో 15రోజుల నుండి ఒక అర్జీ, 11రోజుల నుండి 2అర్జీలు, అర్బన్ కర్నూలు తహశీల్దార్ కార్యాలయంలో 14రోజుల నుండి ఒక అర్జీ పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు ఇప్పటివరకు ఓపెన్ చేసి కూడా చూడలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ అంశంపై ప్రత్యేకంగా ఒక సమీక్షను ఏర్పాటు చేయాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు జాయింట్ కలెక్టర్ నవ్య, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

– మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

– రైతులకు సబ్సిడి కింద పరికరాల పంపిణీ



రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్న మంత్రి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో కిసాన్ మేళా కార్యక్రమం కింద 150 మంది రైతులకు రూ.55 లక్షలు విలువ చేసే వివిధ రకాల వ్యవసాయ పరికరాలను మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు చేసే విధంగా సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రైతును పూర్తిగా విస్మరించిందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు సంక్షేమమే ధ్యేయంగా పంటలకు గిట్టుబాటు ధరతో పాటు రైతులకు సబ్సిడి కింద వ్యవసాయ పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని భూముల పరిస్థితిని బట్టి పంటలను సాగు చేయాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతపురం జిల్లాలో పండ్ల తోటల పెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపడం వల్ల మంచి ఆదాయం పొందుతున్నారని అన్నారు. అలాగే ఇక్కడ పండ్ల తోటల పెంపకానికి రైతులు ఆసక్తి చూపాలని సూచించారు. డ్రోన్‌ల తయారీ కేంద్రాన్ని ఓర్వకల్లులో ప్రారంభించడం తనకు గర్వకారణంగా ఉందని అన్నారు. పలువురు రైతులు పలు సూచనలు అందించారు. ప్రతి రైతు డ్రోన్‌ల వాడకం వల్ల పెట్టుబడులు తగ్గే అవకాశం ఉందని వాటి పట్ల రైతులు దృష్టి సారించాలని తెలిపారు. తమ ప్రభుత్వం రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రైతులు తప్పనిసరిగా అధికారుల సూచనల మేరకు పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తెలిపారు. గతంలో ట్రాక్టర్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని వ్యవసాయ అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం రైతులకు నాగలి, విత్తన గొర్రు, రోటావేటర్, తైవాన్ స్ప్రేయర్లు, తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ ఏడిఏ రాజశేఖర్, కోవెలకుంట్ల వ్యవసాయ ఉపసంచాలకులు సుధాకర్, కోవెలకుంట్ల ఏఓ నిరంజన్, సంజామల ఏఓ సుధాకర్ రెడ్డి, అవుకు ఏఓ అబ్దుల్‌హక్, కొలిమిగుండ్ల ఏఓ జ్యోతి, ఎంపీడీఓ వరప్రసాద్ రావు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులపాటు చంద్రబాబు జన్మదిన వేడుకలు అభినందనీయం

– నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** రాజకీయ నాయకులు చంద్రబాబు జన్మదినోత్సవాన్ని ఒక్కరోజు జరిపి అలసిపోయారని, కానీ కర్నూలు కళాకారులు వారం రోజులపాటు జరపడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం టీజీవి కళాక్షేత్రంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి పదాలను ఎల్లప్పుడూ తమకు చెబుతుంటారని తాము ఆచరిస్తుంటామన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కు ఎంతో అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఆయన ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పనిచేస్తుందన్నారు ఈ సందర్భంగా కళాకారులకు గత ఐదు సంవత్సరాల నుంచి ఎటువంటి పురస్కారాలు సత్కారాలు లేవన్నారు. ఈ సంవత్సరం ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత కళాకారులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. కళాకారులను గౌరవిస్తే ప్రభుత్వం క్షేమంగా ఉంటుందన్నారు. టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య స్వాగతం పలుకుతూ అవధానంతో ఉత్సవాలను ప్రారంభించామని రెండో రోజు యువ ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ తమ కళాకారుల సమస్యలను ప్రభుత్వానికి వివరించాలని కోరారు. అనంతరం ఆమె కందుకూరి అవార్డు గ్రహీతలు గాండ్ల లక్ష్మన్న తోపాటు జీవీ శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమె హార్మోనిస్టు బలరాముడు తబలిస్టు మహేష్ కీబోర్డు శ్రీనివాసచారి తో పాటు మేకప్ మెన్ శ్రీనివాసులు సురభి సంతోష్ ఇతరులను సత్కరించారు. కళాకారులు ఆమెను ఘనంగా సత్కరించారు.

**అలరించిన జగదేక సుందరి సామ :** టీజీవీ కళాక్షేత్రంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వజ్రోత్సవాలను పురస్కరించుకొని రెండో రోజు జగదేక సుందరి సామ పద్య నాటకాన్ని ప్రదర్శించారు. నటీనటులు తమ ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు ఇందులో సినీనటిగా ఇటీవల కోర్టు సినిమాలో పేరుందిన సురభి ప్రభావతి, హసీనా, జీవి శ్రీనివాస్ రెడ్డి, సంఘ ఆంజనేయులు, కే బాల వెంకటేశ్వర్లు, రాజారత్నం మహమ్మద్మియ తదితరులు నటించారు.

**నేడు ఏపీ నాటక అకాడమీ చైర్మన్ రాక :** చంద్రబాబు నాయుడు గారి వజ్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు శ్రీకృష్ణ కమలపాలిక పద్య నాటకాన్ని ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు జిల్లా కళాకారులు తమ సమస్యలను చైర్మన్ ఉమ్మడి గోపాలకృష్ణ వివరించవచ్చని కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ప్రజా సమస్యలు వింటున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 128 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని నా కుమారుడు రమేష్‌కి కర్నూలు బళ్లారి చౌరస్తా దగ్గరున్న కరెంటు ఆఫీసులో ఏఈ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అందులో పని చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి రామాంజనేయులు రూ.22లక్షలు తీసుకుని మోసం చేశాడని న్యాయం చేయాలని సీతారాంనగర్‌కు చెందిన శాంతమ్మ ఫిర్యాదు చేశారు. ఇల్లు పడిపోయింది తిరిగి కట్టించుకుందామంటే రెండవ కుమారుడు వెంకటేష్ అడ్డు పడుతున్నాడని ఎమ్మిగనూరు నియోజకవర్గం చెన్నాపురం గ్రామానికి చెందిన హనుమక్క ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# రైతుల ఆరుగాలం.. దొంగల బెడద



వరి ధాన్యంను చూపుతున్న రైతు అస్లాం బాషా

**మహానంది, మేజర్‌న్యూస్ :** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను ఆరబోసుకునేందుకు రోడ్లపై వేసుకోగా దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ పంటను దొంగలించిన సంఘటన మహానంది మండలంలో చోటు చేసుకుంది. సోమవారం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన రైతు, సర్పంచు అస్లాం బాషా తనకున్న 14 ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. శనివారం 11 ఎకరాల్లో వరి ధాన్యాన్ని కోయించి రోడ్డుపైన ఆరబోసుకోగా దాదాపు 50 బస్తాల ధాన్యాన్ని దొంగలు ఎత్తుకెళ్లారని రైతు అస్లాం బాషా పాత్రికేయులతో వాపోయారు. రూ.లక్షలు పెట్టుబడి ఆరుగాలం కష్టించి పండించుకుంటే రైతుల కష్టం దొంగలపాలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే కోట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గిరిజను విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, విద్యావ్యవస్థలో గిరినుల విద్యార్థుల కొరకు అనేక సంస్కరణలు తీసుకొస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సీతమ్మతాండ గ్రామంలోని గిరిజన పాఠశాలలో మౌళిక వసతుల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సిసి రోడ్డు, బోర్, స్టేజీ, కాంపౌండ్ వాల్, పాఠశాల మెయిన్ గేట్ మరియు ప్రధాన ఫలకం అభివృద్ధి పనుల ప్రారంభంతో, విద్యార్థులకు మరింత అనుకూలమైన, సురక్షితమైన వాతావరణం అందుబాటులోకి రానుందన్నారు. వికాసం అనే పదానికి వాస్తవ రూపం ఇవ్వాలన్న లక్ష్యంతో గ్రామీణ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.10వేల నగదు బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** సంజామల మండలం పేరుసోమల గ్రామానికి చెందిన దూదేకుల చిన్న బాబు తండ్రి ఖాజా రహమతుల్లా అతనికి చెందిన కొలిమిగుండ్ల మండలం బి. తాడిపత్రి గ్రామం పరిధిలో గల శ్రీ సాయిరాం రైస్ మిల్లులో ఉన్న ట్రాక్టర్ బేరింగ్ నెం. ఏపీ39ఎన్‌జె9370 ట్రాక్టర్‌ను 15.04.2025వ తేదీ రాత్రి ఎవరో గుర్తు తెలియని దొంగలు మిల్లులోనికి ప్రవేశించి, మిల్లు వెనుక భాగంలో గల కంచెను తొలగించి ట్రాక్టర్‌ను దొంగిలించారని సదరు ట్రాక్టర్ కొరకు చుట్టుప్రక్కల గ్రామాల యందు వెతికినా కనబడలేదని రైస్‌మిల్ యజమాని అయిన దూదేకుల చిన్నబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సి.ఐ మద్దినేని రమేష్ బాబు కేసు నమోదు చే సుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.